## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

**జాతీయ తెలుగు దిన పత్రిక**






PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 211 | గురువారం 6 ఆగస్టు 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


# వంచనగిరిలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి కోట మైసమ్మ బోనాలు.

**మైసమ్మకు బంగారు బోనం సమర్పించిన మంత్రి కొండా సురేఖ.**

**భక్తి శ్రద్ధలతో గ్రామ ప్రజలతో కలిసి మైసమ్మ తల్లిని కొలిచిన కొండా దంపతులు...**

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 5.** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం గ్రామంలో ఆషాడ మాసం సందర్భంగా రాష్ట్ర అటవీశాఖ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో వైభవంగా సాగిన కోట మైసమ్మ బోనాల ఊరేగింపుతో డప్పు చప్పుల మధ్య కళాకారుల విన్యాసాలు పోతరాజుల శివసత్తుల శివతాండవాలతో పర్వదినం పవిత్రమైన బుధవారం రోజున గీసుకొండ మండలంలోని ప్రసిద్ధ కోట మైసమ్మ ఆలయంలో బంగారు బోనంతో తల్లిని కొలిచిన కొంగు బంగారం బోనంతో నిస్వార్థ సేవ కల్పనా గ్రామ ప్రజలతో భక్తి భావనలకు ఒక శాశ్వత రూపం ఇచ్చింది. తన స్వగ్రామమైన వంచనగిరి స్వగృహం నుండి గ్రామ ప్రజలతో కలిసి గ్రామ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి అనంతరం రెండు కిలో మీటర్ల దూరాన కాలినడక కోట మైసమ్మ టెంపుల్ వరకు దారి పొడవునా ప్రజలతో కలిసి బంగారు బోనం నెత్తిన మోసి కుటుంబ సాంప్రదాయాన్ని కొనసాగించిన మంత్రి కొండా సురేఖ అమ్మవారికి తలపై బోనం హృదయంలో భక్తి ప్రతి అడుగులో అమ్మవారిపై ఆచంచల విశ్వాసాన్ని చాటిన మంత్రి సురేఖ ప్రజల మేలు కోసం మహిళ సమూహాల ఆకట్టుకునే బోనాలు మైసమ్మకు సమర్పించారు. ప్రజాస్వామిక విలువల పట్ల నాయకత్వ కుటుంబం చూపిన అమ్మవారు దీవెనలతో సామాన్యుల సంక్షేమం కోసమే తన రాజకీయ జీవితం అంకితం చేసిన మంత్రి కొండా సురేఖ కోట మైసమ్మ బోనాలు మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ పవిత్ర వేడుకశ్రీశ్రీ గ్రామ మహిళలు చూపించిన భక్తి నియమ నిష్టలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. భక్తి లోను ప్రజల సేవా తత్వాన్ని భక్తి పూర్వకంగా మొక్కలు చెల్లించారు. అంతేకాకుండా గంభీరంగా రాజకీయ బాధ్యతలతో పాటు సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణలోనూ నాయకత్వం వహిస్తున్న కొండా దంపతులు ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక జీవన విధానం సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని అన్నారు. ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించగా అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. తెలంగాణ రాష్ట్రంలో ఆషాడ మాస బోనాలు ఘనమైన చరిత్రకు నిదర్శనమని అన్నారు. రైతుల పంటలపై తల్లి కరుణలు కురిపించాలని ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోట మైసమ్మ తల్లిని ప్రార్థించామని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రముఖులు మహిళా సోదరీమణులు అభిమానులు కార్యకర్తలు



గ్రామస్తులు విజయవంతం చేశారు.

## అనారోగ్య బాధిత చిన్నారికి రూ 3 లక్షల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, ఆగస్టు 5 (రన్ న్యూస్) :** అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వెంకటాపురం మండలం సురవీడు గ్రామానికి చెందిన పుణ్యం మోహన్వితకు వైద్య చికిత్స కోసం రూ. 3 లక్షల విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ను భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు బుధవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందుతున్న కుటుంబాలకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందిస్తూ అండగా నిలుస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఎల్ఓసీ అందుకున్న మోహన్విత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, పెద్దినేని శ్రీనివాస్, బొల్లినేని ధర్మారావు, యువ నాయకుడు గాడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల పట్టాల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**రన్ న్యూస్:వికారాబాద్:** టి.జి.ఐ.సి. ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోయిన లగచెర్ల, హకీంపేట్, పోలెపల్లి గ్రామాలకు చెందిన అర్హులైన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల స్థలాల పట్టాలను కొడంగల్ నియోజకవర్గం బసి రెడ్డి ఫంక్షన్ హాలు నందు జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధితో పాటు భూములు కోల్పోయిన రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. టి.జి.ఐ.సి. ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోయిన కొడంగల్ నియోజకవర్గంలోని లగచెర్ల, హకీంపేట్, పోలెపల్లి గ్రామాలకు చెందిన అర్హులైన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఇండ్ల స్థలాల కేటాయింపునకు డ్రా నిర్వహించారు. గ్రామాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి:హకీంపేట్ (అసైన్డ్ భూములు): 175 మంది లబ్ధిదారులకు 17 సార్లు డ్రా నిర్వహించారు. హకీంపేట్ (పట్టా భూములు): 113 మంది లబ్ధిదారులకు 16 సార్లు డ్రా నిర్వహించారు. లగచెర్ల (అసైన్డ్ భూములు): 54 మంది లబ్ధిదారులకు 7 సార్లు డ్రా నిర్వహించారు.లగచెర్ల (పట్టా భూములు): 173 మంది లబ్ధిదారులకు 31 సార్లు డ్రా నిర్వహించారు.పోలెపల్లి (అసైన్డ్ భూములు): 38 మంది లబ్ధిదారులకు 6 సార్లు డ్రా నిర్వహించారు. మొత్తంగా 432 మంది లబ్ధిదారులకు డ్రా ఆఫ్ లాట్స్ ద్వారా, 121 మంది లబ్ధిదారులకు నేరుగా (డైరెక్ట్ అలాట్‌మెంట్) ద్వారా ఇండ్ల స్థలాలు కేటాయించబడ్డాయన్నారు.మొత్తం 553 మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయగా, ఇందుకోసం మొత్తం 77 సార్లు డ్రా నిర్వహించారు, భూములు కోల్పోయిన రైతుల పునరావాసానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శక విధానంలో ఇండ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లగ చెర్ల, హకీంపేట్, పోలె పల్లి, రోటి బండ తండా రైతుల సహకారం తో 553 పట్టాల పంపిణీ కార్యక్రమం పారదర్శ కంగా నిర్వహించడం జరిగిందన్నారు. త్వరలోనే ఇండస్ట్రీయల్ పార్క్ వస్తుందని, 501 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ నుండి కొడంగల్ వరకు రేడియల్ రోడ్డు ఏర్పాటు కు మీ అందరి సహకారమందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ పి స్నేహ మెహర,ప్రజా ప్రతి నిధి తిరుపతి రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, అదనపు ఎస్ పి రాజేష్ మీనా, ఆర్ డి ఓ అనిత, మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంపయ్య గౌడ్,హకీంపేట్, లగ చెర్ల, పోలె పల్లి సర్పంచ్ లు, రవీంద్ర, చంద్రయ్య, వెంకట్రాములు గౌడ్,కృష్ణం రాజు,సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## సురక్షక తిరంగా కార్యక్రమంలో సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన



**చర్ల, ఆగస్టు 05 (రన్ న్యూస్):** సురక్షక తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం చర్ల మండలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, పోలీస్ ఉద్యోగార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. అనంతరం చర్ల మండల కేంద్రంలోని ఏకలవ్య పాఠశాల సమీపంలో ఉన్న నూతన లైబ్రరీని సందర్శించి, ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు రాత పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను పంపిణీ చేశారు. పోటీ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమై విజయాన్ని సాధించాలని అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజువర్మ, ఎస్సైలు ఆర్. నర్సిరెడ్డి, పి. కేశవ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, జూనియర్ లెక్చరర్లు, పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ అడ్మిషన్లకు చివరి అవకాశం.. స్పెషల్ డ్రైవ్ ప్రారంభం

**ఆగస్టు 6 నుంచి 11 వరకు ప్రత్యేక అవకాశం**



**భద్రాచలం, ఆగస్టు 05(రన్ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం డిగ్రీ ప్రవేశాల కోసం ప్రత్యేక (స్పెషల్ డ్రైవ్) అవకాశాన్ని కల్పించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ ఆగస్టు 6 నుంచి 11 వరకు కొనసాగుతుందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటివరకు దోస్త్‌లో రిజిస్ట్రేషన్ చేయని వారు, సీటు రాని వారు, సీటు వచ్చినప్పటికీ ఏ కళాశాలలోనూ ప్రవేశం పొందని వారు, అలాగే రిజిస్ట్రేషన్ చేసి వెబ్ ఆప్షన్లు నమోదు చేయని విద్యార్థులు ఈ చివరి అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ దశలో అడ్మిషన్ పొందిన వారికి మాత్రమే స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రభుత్వ సౌకర్యాలు లభిస్తాయని, అనంతరం జరిగే స్పాట్ అడ్మిషన్లలో చేరే విద్యార్థులకు ఈ ప్రయోజనాలు వర్తించవని, కళాశాల ఫీజును వారే భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం కళాశాలలో ఏర్పాటు చేసిన దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ ద్వారా ఉచిత సేవలు అందుబాటులో ఉంటాయని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే డిగ్రీ అడ్మిషన్లు పొందాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్ కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్లాస్టరింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**-- బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు**



**చర్ల, ఆగస్టు 5(రన్ న్యూస్):** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చివరి విడత ప్లాస్టరింగ్ ఖర్చుల కోసం ఇవ్వాల్సిన రూ. 1.60 లక్షలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చి, ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. చర్ల మండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు రూ. 5 లక్షలు ఇస్తామని ప్రకటించి, ప్రస్తుతం రూ. 3.40 లక్షలు మాత్రమే విడుదల చేసి, మిగిలిన రూ. 1.60 లక్షల ప్లాస్టరింగ్ నిధులు ఇవ్వకుండా లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. పేద కుటుంబాలు అప్పులు చేసి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ, చివరి విడత నిధులు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే మిగిలిన నిధులను విడుదల చేసి, లబ్ధిదారులను అప్పుల బాధల నుంచి విముక్తి కల్పించాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి పథకానికి తులం బంగారం, ప్రతి ఇంటి మహిళకు నెలకు రూ. 2,500, రూ. 500కే గ్యాస్ సిలిండర్, నిరుద్యోగులకు నెలకు రూ. 3,116 నిరుద్యోగ భృతి వంటి హామీలు ఇప్పటికీ అమలు కాలేదన్నారు. రైతులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా, రైతు బీమా, వరికి రూ. 500 బోనస్, కౌలు రైతులకు రైతు భరోసా, రూ. 2 లక్షల రుణమాఫీ వంటి హామీలు సక్రమంగా అమలు కాక రైతులు నష్టపోయారని అన్నారు. రుణమాఫీ అవుతుందని నమ్మి అనేక మంది రైతులు అప్పులు తెచ్చి వడ్డీలు చెల్లించినా, చివరకు మాఫీ జరగక మోసపోయారని ఆరోపించారు. చర్ల మండల ప్రజలకు ఎన్నికల సమయంలో ఒద్దిపేట లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఏర్పాటు, ఐదు గ్రామాల గిరిజనులకు సాగునీటి సౌకర్యం, డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్ ఏర్పాటు వంటి హామీలు ఇచ్చి అమలు చేయలేదన్నారు. అదేవిధంగా భద్రాచలం--చర్ల ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారి, ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని దొడ్డి తాతారావు డిమాండ్ చేశారు.టులోకి తీసుకొచ్చిందని తెలిపారు. వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రెండో వంతెన పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వరదలు వచ్చినా అప్రోచ్ రోడ్డుకు కోత ఏర్పడకుండా పటిష్టమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నామని, ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేసి వంతెనపై రాకపోకలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2వ వంతెన అందుబాటులోకి రావడంతో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు భద్రాచలం మీదుగా ప్రయాణించే వాహనదారులు, భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు చిన్నారుల ఆరోగ్యం పోషకాహారంపె ప్రత్యేక దృష్టి

**: ఎఫర్ట్ డైరెక్టర్ విజయకుమార్**

**ములకపాడును బాలల స్నేహపూరిత పంచాయతీగా తీర్చిదిద్దుతాం : సర్పంచ్ నవీన్**




**దుమ్ముగూడెం, ఆగస్టు 5 (రన్ న్యూస్ ) :** దుమ్ముగూడెం మండలం భైరగులపాడులో ఆరోగ్యం, పోషకాహారం, పారిశుధ్యం, రక్షిత మంచినీరు, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించి ఆరోగ్యకరమైన గ్రామ నిర్మాణానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ నవీన్ పిలుపునిచ్చారు. ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్యం--పోషకాహారంపై నిర్వహించిన కన్వర్జెన్సీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ, మండలంలోని 44 గ్రామాల్లో ఆరోగ్యం, పోషకాహారంపై తమ సంస్థ పనిచేస్తోందన్నారు. గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు ఐదు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలను అంగన్వాడీ కేంద్రాలకు అందించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం జరిగేలా అవగాహన కల్పిస్తున్నామని, పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి అవసరమైన వారికి ఎన్ఆర్సీ కేంద్రాల్లో చికిత్స, పోషకాహారం అందిస్తున్నామని తెలిపారు. సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ ములకపాడు పంచాయతీని బాలల స్నేహపూరిత పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఆరోగ్యం, రక్షిత తాగునీరు, పారిశుధ్యం, పరిశుభ్రమైన పరిసరాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ములకపాడు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రుక్మాకర్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమావేశంలో ప్రతి నెలా వీఎచ్ఎన్డీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడం, స్థానికంగా లభించే ఆకుకూరలు, చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించడం, హైరిస్క్ గర్భిణీలు, తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు, పోషకాహార లోపంతో ఉన్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవీన్, ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ విజయకుమార్, డాక్టర్ రుక్మాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, వైద్యశాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆగస్టు 6 న,తెలంగాణ అస్తిత్వ దినంగా గుర్తించాలి.

వి.ఆర్.పి.ఎస్.ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ఎగ్గోజు రవీంద్ర చారి డిమాండ్.

**రన్ న్యూస్ :ఆగస్ట్. 5.వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని అధికారిక వేడుకగా నిర్వహించాలని విశ్వబ్రాహ్మణ రిజర్వేషన్ పోరాట సమితి వి.ఆర్.పి.ఎస్.ఉమ్మడి జిల్లా అధ్యక్షులు,ఎగ్గోజు రవీంద్ర చారి డిమాండ్ చేయడం జరిగింది . కాశిబుగ్గలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణం పోసిన సిద్ధాంతకర్త, కోట్లాది ప్రజల గొంతుగా మారిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ 90వ జయంతి ఆగస్టు 6ఈ చారిత్రాత్మక రోజును రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అస్తిత్వ దినంగా”అధికారికంగా ప్రకటించి, ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించాలని ఉద్యమకారులు, విద్యార్థి, యువజన సంఘాలు డిమాండ్ చేసాయి. ఆయన ఒక వ్యక్తి కాదు. ఒక ఉద్యమం తెలంగాణ వెనుకబాటుతనానికి గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించి, “దోపిడీ సిద్ధాంతం”ను ప్రపంచానికి పరిచయం చేసిన మేధావి జయశంకర్ సార్.తొలి దశ ఉద్యమం నుంచి మలిదశ ఉద్యమం వరకు ఆయన రచనలు, ఉపన్యాసాలు, త్యాగం లేకుండా తెలంగాణ సాధ్యమయ్యేది కాదు. ఆయన తన వ్యక్తిగత జీవితాన్ని తెలంగాణ కోసం తాకట్టు పెట్టారు. పెళ్లి చేసుకోలేదు. కుటుంబం ఏర్పరచుకోలేదు. తన యవ్వనమంతా పుస్తకాలకు, ఉద్యమ గోడలకు, ప్రజల చైతన్యానికి అంకితమిచ్చారు. తెలంగాణ అంటేనే జయశంకర్, జయశంకర్ అంటేనే తెలంగాణ,అనే నినాదం నేటికీ ప్రతి తెలంగాణ బిడ్డ నోట వినిపిస్తుంది. ప్రభుత్వం తక్షణం అమలు చేయాల్సిన డిమాండ్లు: అధికారిక గుర్తింపు: ప్రతి సంవత్సరం ఆగస్టు 6 ను “తెలంగాణ అస్తిత్వ దినంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లా, మండల కేంద్రాల్లో ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టాలి. విద్యార్థులకు సెలవు:ఈ రోజును విద్యార్థులకు అధికారిక సెలవు దినంగా ప్రకటించాలి. పాఠశాలలు, కళాశాలల్లో జయశంకర్ సార్ జీవితం, త్యాగం, తెలంగాణ ఉద్యమ చరిత్రపై ప్రత్యేక సెమినార్లు, వ్యాసరచన పోటీలు నిర్వహించాలి. హైదరాబాద్‌లో ఆయన పేరుతో పరిశోధనా కేంద్రం అలాగే ప్రతి జిల్లా కేంద్రంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి. తద్వారా రాబోయే తరాలకు ఆయన ఆశయాలు పాఠ్యాంశాల్లో చేర్చాలి. జయశంకర్ సార్



రచనలను డిగ్రీ, పీజీ స్థాయిలో పాఠ్యాంశాలుగా చేర్చి, యువతకు ఉద్యమ స్ఫూర్తిని అందించాలి. ఒకవైపు తెలంగాణ సాధించుకున్నాం. కానీ సాధించిన తెలంగాణను నిలబెట్టుకోవాలంటే జయశంకర్ సార్ చూపిన బాటలోనే నడవాలి. ఆయన కలలు కన్న స్వయం సమృద్ధి తెలంగాణ, నీళ్లు–నిధులు–నియామకాల తెలంగాణను సాధించడమే ఆయనకు మనమిచ్చే అసలైన నివాళి. ఉద్యమం ఆగిపోలేదు – ఆశయం బతికే ఉందని అన్నారు.

# సురక్షా తిరంగా సైబర్ స్వతంత్ర తెలంగాణ, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ పై అప్రమత్తంగా ఉండాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా. సైబర్ నేరాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి--ప్రతి ఉద్యోగికి సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలి.

**రామగుండం కమిషనరేట్ ఆగస్టు 5(రన్ న్యూస్)** సురక్షా తిరంగా--సైబర్ స్వతంత్ర తెలంగాణ ఆగస్టు నెల సైబర్ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ విభాగం ఆధ్వర్యంలో గోదావరిఖని లోని ఇల్లందు క్లబ్‌లో సింగరేణి హెచ్‌ఓడీ అధికారులకు సైబర్ నేరాలు, స్టాక్, బిజినెస్ ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఓటీపీ--కేవైసీ మోసాలు, నకిలీ లింకుల ద్వారా జరిగే మోసాలు, కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డీప్‌ఫేక్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సైబర్ అవగాహన పోస్టర్లను విడుదల చేసి, పాల్గొన్న వారితో సైబర్ భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సైబర్ భద్రత, డిజిటల్ సెక్యూరిటీ, ఆన్‌లైన్ మోసాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ, సైబర్ భద్రతపై పోలీసు శాఖ చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం అత్యంత సమయోచితమైందని అన్నారు. కార్యక్రమంలో అందించిన సూచనలను సంస్థ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి చేరేలా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఎవరి ముఖచిత్రం, స్వరాన్నైనా పోలి ఉండే వీడియోలు, ఆడియోలు సులభంగా సృష్టించే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు, స్నేహితులు లేదా బంధువుల పేరుతో వీడియో కాల్స్, వాయిస్ కాల్స్, సోషల్ మీడియా సందేశాలు వచ్చినా వెంటనే నమ్మకుండా వాటి నిజానిజాలను నిర్ధారించుకోవాలని సూచించారు. స్నేహితుల సోషల్ మీడియా ఖాతాలు లేదా వాట్సాప్ ద్వారా అత్యవసరంగా డబ్బు పంపాలని వచ్చే సందేశాలను నమ్మి చాలామంది మోసపోయారని, భవిష్యత్తులో ఇటువంటి మోసాలు మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి అధికారి ముందుగా సైబర్ మోసాలపై అవగాహన పెంచుకుని, తమ ఆధ్వర్యంలోని ఉద్యోగులకు కూడా నిరంతరం అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ప్రతి విభాగంలో సైబర్ భద్రతపై చర్చలు నిర్వహించడం ద్వారా మోసాలను గణనీయంగా నివారించవచ్చని పేర్కొంటూ, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సైబర్ భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈసారి ముఖ్యంగా ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రస్తుతం నమోదవుతున్న సైబర్ నేరాల్లో దాదాపు 30శాతం ఇన్వెస్ట్‌మెంట్ మోసాలేనని, పొదుపు చేసిన డబ్బును పెట్టుబడిగా పెట్టాలనుకునే ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఆర్థికంగా స్థిరపడిన వారినే సైబర్ నేరగాళ్లు ప్రధానంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజల వ్యక్తిగత వివరాలు, ఆన్‌లైన్ అలవాట్లు, సోషల్ మీడియా వినియోగం, ఇంటర్నెట్‌లో చేసే శోధనలను విశ్లేషించి వారి మనస్తత్వానికి అనుగుణంగా ఆకర్షణీయమైన ప్రకటనలు, పెట్టుబడి అవకాశాల పేరుతో ఉచ్చులోకి దింపుతున్నారని హెచ్చరించారు. వేల మందిని సంప్రదించినా ఒక్కరు మోసపోయినా నేరగాళ్లకు భారీ లాభాలు వస్తాయని తెలిపారు. బ్యాంకులో డబ్బు ఉండటం మాత్రమే భద్రత కాదని, ఆన్‌లైన్‌లో ప్రతి అడుగులోనూ అప్రమత్తంగా ఉండటమే నిజమైన భద్రత అని స్పష్టం చేశారు. అధిక లాభాల హామీలు, తెలియని లింకులు, అనుమానాస్పద యాప్‌లు, పెట్టుబడి ఆహ్వానాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఈ విషయం ఎవరికీ చెప్పొద్దు అని చెబితే అది సైబర్ మోసానికి పెద్ద హెచ్చరికగా భావించాలని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో వెంటనే కుటుంబ సభ్యులు, సహచరులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వచ్చినా, డబ్బు నష్టం జరిగినా లేదా జరగకపోయినా వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. త్వరితగతిన ఫిర్యాదు



చేస్తే సంబంధిత బ్యాంకు ఖాతాలు, ఫోన్ నంబర్లపై చర్యలు తీసుకుని నేరగాళ్లను గుర్తించే అవకాశం పెరుగుతుందని తెలిపారు. సైబర్ నేరాల సమాచారాన్ని దాచిపెట్టకుండా పోలీసులకు తెలియజేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో అధికారులు, హెచ్‌ఆర్ విభాగాలు తమ ఉద్యోగులకు తరచూ సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఐదు నిమిషాల అవగాహన కూడా అనేక కుటుంబాలను సైబర్ మోసాల నుంచి రక్షించగలదని తెలిపారు. ప్రజలు, సంస్థలు, పోలీసు శాఖ పరస్పర సహకారంతో విశ్వసనీయ సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటే సైబర్ నేరాలను మరింత సమర్థవంతంగా అరికట్టవచ్చని, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది సైబర్ నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. సైబర్ భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. అప్రమత్తతే సైబర్ మోసాలకు శాశ్వత నివారణ అని పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, రామగుండం సైబర్ క్రైమ్ ఏసీపీ రంగారెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అఫ్జల్, రామగుండం సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, రాణా ప్రతాప్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు మారుతి, క్రాంతి, సింగరేణి హెచ్‌ఓడీ అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్ఫూర్తి కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో చైతన్యం పెంపొందించాలి

-- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**వరంగల్ జిల్లా, వర్ధన్నపేట, ఆగస్టు 5 (రన్ న్యూస్)** వరంగల్ జిల్లాలో నిర్వహిస్తున్న ‘స్ఫూర్తి’ కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట గిరిజన బాలికల వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి విద్యార్థినులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో రాజ్యాంగంలోని నాలుగో స్థంభంగా భావించే జర్నలిజం ప్రాముఖ్యతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థినుల విద్యాభ్యాసం, ఆరోగ్యం, వసతి సౌకర్యాలు, ఆహార నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసంపై కూడా దృష్టి సారించాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు, కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థినులు భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాలు ఏర్పరుచుకొని స్వీయ చైతన్యంతో ముందుకు సాగాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి కోసం ప్రతిరోజూ వార్తాపత్రికలు చదివే అలవాటు పెంచుకోవాలని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం వంట సామాగ్రి నిల్వలు పరిశీలించారు.. వర్షాకాలం జాగ్రత్తంగా శుభ్రత పరిశుభ్రత పాటించాలని వార్డెన్ ను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం పిల్లలతో కలిసి భోజనం చేశారు.. పిల్లలతో ముచ్చటించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, డిబీసీడీఓ పుష్పలత, డి టి డి ఓ నారాయణరెడ్డి, తహసిల్దార్ విజయ్ సాగర్,ఎంపీడీవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మాగ్నస్ అసోసియేట్స్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం..

ప్రారంభించిన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్..ప్రముఖులు





**హనుమకొండ, ఆగస్టు 5 (రన్ న్యూస్)** మాగ్నస్ అసోసియేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, మన ఇల్లు డెవలపర్స్ మరియు ఏకర్స్ ఎన్ యార్డ్స్ కంపెనీల హంటర్ రోడ్ లోని లిమ జంక్షన్ లో నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసనమండలి ఉపసభాపతి డా. బండా ప్రకాశ్, మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మయ్య లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు మరింత సేవలందించాలని, మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి.. తెలంగాణ వ్యాప్తంగా మరెన్నో బ్రాంచ్ లు ఏర్పాటు చేయాలని కోరారు.రియల్ ఎస్టేట్ రంగంలో మాగ్నస్ అసోసియేట్స్, మన ఇల్లు డెవలపర్స్, ఏకర్స్ ఎన్ యార్డ్స్ కంపెనీలు మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కంపెనీ వ్యవస్థాపకుడు అండ్ సి.ఇ.ఓ రాచర్ల రాజేష్ లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఎన్. సుధాకర్ రెడ్డి, రాజగోపాల్ , పాపయ్య,నరహరి మేనేజర్ ఎన్. శివకుమార్, అసిస్టెంట్ మేనేజర్ జి. రవికుమార్ టి. వీణ, కాసు శ్రీకాంత్, శర్మ, అనుష, అఖిల తదితర సిబ్బంది పాల్గొన్నారు

## నన్నపునేని నరేందర్ జన్మదినం సందర్భంగా, పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ.

**రన్ న్యూస్ :ఆగస్ట్. 5.వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** నేడు 12 వ,డివిజన్ పరిధిలోని దేశాయిపెట లో గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు, నన్నపునేని నరేందర్ వారి జన్మదినాన్ని పురస్కరించుకుని , బి.ఆర్.ఎస్ .పార్టీ నాయకులు, రాజు పటేల్ ఆధ్వర్యంలో, పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. రాజు పటేల్ మాట్లాడుతూ, ప్రజాసేవకు అంకితభావంతో, పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో, 12వ డివిజన్‌కు చెందిన నాయకులు, సంజీవ్, అంకత్ రవి, సాగర్ గౌడ్, భారత్ రవి, ఇట్యాల కుమారస్వామి,



జూలూరు నాగరాజ్, రాజన్ బాబు, సందీప్ పటేల్, శివ, రాయుడు, శ్రీకాంత్, ప్రశాంత్, భాను, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## అద్దంకిలో ఆర్ ఈ ఎం జెడ్కు భూములిచ్చిన రైతులకు రూ.31.57 కోట్ల పరిహారం



కలెక్టర్ రాజాబాబుతో కలిసి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, ఆగస్టు 5 (రన్ న్యూస్ ప్రకాశం జిల్లా, మార్కాపూర్ జిల్లా):అద్దంకి నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటవుతున్న రెన్యూవబుల్ ఎనర్జీ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ కోసం భూసేకరణలో భాగంగా 175.41 ఎకరాల భూములను అందించిన 37 మంది రైతులకు రూ.31.57 కోట్ల పరిహార చెక్కులను విద్యుత్, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ రాజాబాబుతో కలిసి అద్దంకి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పారిశ్రామిక రంగాన్ని వేగంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రామాయపట్నం పోర్టు, జాతీయ రహదారులకు సమీపంలో ఉన్న అద్దంకిలో ఆర్ ఈ ఎం జెడ్ ఏర్పాటుతో అంతర్జాతీయ స్థాయి పునరుత్పాదక ఇంధన తయారీ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. దీంతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు అద్దంకి పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రాంతీయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని భూములు అందించిన సంతమాగులూరు, బల్లికురవ మండలాల రైతులకు మంత్రి అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు అద్దంకి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి, పునరుత్పాదక ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు విశిష్ట గుర్తింపును తీసుకురావడంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## సోలార్ యూనిట్ల ఏర్పాటును వేగవంతంగా పూర్తి చేయాలి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు5.** మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం కింద సోలార్ రూఫ్‌టాప్ యూనిట్ల ఏర్పాటును వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.బుధవారం రాయపర్తి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ యూనిట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లపై ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలను సందర్శించి, పనుల పురోగతిపై తెలంగాణ రెడ్కో, విద్యుత్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలిన లబ్ధిదారుల ఇళ్లపై సోలార్ యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన మెటీరియల్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా అర్హులైన గృహజ్యోతి వినియోగదారుల ఇళ్లపై 2 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ప్రతి ఇంటికి నెలకు సుమారు 240 నుంచి 250 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, స్వీయ వినియోగం అనంతరం మిగిలిన విద్యుత్తును గ్రిడ్‌కు పంపించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు.సోలార్ విద్యుత్ వినియోగం వల్ల విద్యుత్ బిల్లుల భారం తగ్గడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు, సంప్రదాయ ఇంధన వనరుల సంరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. పోతిరెడ్డిపల్లి గ్రామాన్ని వరంగల్ జిల్లాలో ఆదర్శ మోడల్ సోలార్ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ రాజేందర్, రాయపర్తి తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాసులు, టీజీ రెడ్కో ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్ యాదవ్, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, పోతిరెడ్డిపల్లి, కిస్టాపూర్ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వాలు

- ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి




**సింగారం ఆగస్టు 05 (రన్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి లిగాదగోని రవి అన్నారు. భారత మార్క్సి స్ట్ కమ్యూనిస్ట్ పార్టీ (ఐక్య) యం సి పి ఐ (యు) హన్మకొండ జిల్లా పార్టీ జనరల్ బాడీ సమావేశం పెద్ది రెడ్డి మహేందర్ రెడ్డి అధ్యక్షత సింగారం గ్రామం లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కామ్రేడ్ గాదగొని రవి హాజరై మాట్లాడారు. హైటెక్ హంగులతో జాతీయ ప్రమాణాలతో కూడిన హన్మకొండ మహానగరంలో మధ్యతరగతి కాలనీల్లో, పేద ప్రజల మురికివాడల్లో కూడా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. వర్షాకాలం వస్తే హన్మకొండ సముద్రమయం కావడం,ఇళ్ల స్థలాల సమస్య, మౌలిక వసతుల కొరత వంటి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. ప్రజలను నిలదీసే ఉద్యమాలు లేకనే సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు, తక్షణ ప్రజా పథకాల అమలు కోసం, స్థానిక సమస్యలు, ప్రజల ఆరోగ్యంపై భవిష్యత్తులో ఎంసిపిఐ(యు) ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వాటిలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. దేశ సమైక్యతకు, సమగ్రతకు విఘాతంగా బిజెపి పాలన ఉందని వారు ఆరోపించారు. దేశంలో ప్రజల సొమ్మును ఆదాని, అంబానీలకు కూడబెట్టడమే బిజెపి పాలన అని, లక్షల కోట్ల అప్పులు పెట్టి పేదరికాన్ని పెంచుతున్నారని అన్నారు. మతోన్మాద, మనువాద విధానాలతో ప్రజల ఆలోచనను మారుస్తున్నారని విమర్శించారు. కంద్ర ప్రభుత్వ విధానాలపై ఎంసిపిఐ(యు) తగిన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ సమావేశం లో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లేపు ఉపేందర్ రెడ్డి గారు జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డీ హంస రెడ్డి గారు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున మాస్ సావిత్రి కర్ర రాజిరెడ్డి మలోతు రాజేష్ నాయక్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీపురు ఓధయ్య, జిల్లా కమిటీ సభ్యులు యం.డి ఉస్మాన్, కుసం బుచ్చయ్య, వక్కల కిషన్, మంద భద్రయ్య, బలుగురీ రాజేశ్వరరావు బలుగురి ప్రభాకర్ రావు, కునురీ వెంకటేశ్వరావు, అన్నబోయిన ప్రేమలత తదితరులు పాల్గొన్నారు. వీఁ ఉస్మాన్ శాయంపేట మండల కార్యదర్శి

## బల్దియా పరిధి 16 వ డివిజన్ లోని కట్టమల్లన్న గుడి ప్రాంతం లో మున్సిపల్ సాధారణ నిధులు రూ.70 లక్షల అంచనా వ్యయం



**వరంగల్ తూర్పు ఆగస్టు 05 (రన్ న్యూస్)** మున్సిపల్ సాధారణ నిధులు రూ. 70 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ ఢ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు, 15,17 డివిజన్ ల పరిధి లోని గొర్రెకుంట దూపకుంట ప్రాంతాల్లో జనరల్ ఫండ్ నిధులు రూ. 72 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులకు,17 వ డివిజన్ పరిధి లోని గాడిపల్లి, వసంతపూర్ ధూపకుంట ప్రాంతాల్లో నిర్మించతలపెట్టిన సి సి రోడ్డు,డ్రైనేజీ పనులకు బుధవారం బల్దియా కమిషనర్ టి.వెంకన్న తో కలిసి శంకుస్థాపన చేసిన పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి.... ఈ కార్యక్రమం లో మాజీ నగర మేయర్ గుండు సుధారాణి బల్దియా సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మండల దార్మిక విభాగ కమిటీ ఏర్పాటు.




**రన్ న్యూస్ :ఆగస్ట్. 5.వరంగల్. తూర్పు. ప్రతినిధి. నల్ల. మహేష్.** వరంగల్ జిల్లా,ఐనవోలు మండలం లో, నూతన ధార్మిక విభాగ కమిటీ, ని ఏర్పాటు చేయుటకు,వరంగల్ జిల్లా బి. జె. పి. పార్టీ, దార్మిక విభాగ సహాయ కన్వీనర్, బొల్లెపల్లి మహేష్ గౌడ్,తో కలిసి నూతన కమిటీ సభ్యుల కోసం చర్చించడం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా,వరంగల్, జిల్లా. బీజేపీ. పార్టీ దార్మిక విభాగ, కన్వీనర్,మడిపెల్లి నాగరాజు గౌడ్, రావడం జరిగిందని వారు తెలిపారు.

## తల్లి ముర్రు పాలు బిడ్డకు ఎంతో శ్రేష్టం... సర్పంచ్ రమేష్.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు ఐదు.** ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రతి సంవత్సరం శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా చెన్నారావుపేట మండలం తిమ్మరాయన్ పాడ్ గ్రామంలోని అంగన్వాడి థర్డ్ సెంటర్లో సూపర్ వైజర్ రాధా ఆధ్వర్యంలో తల్లిపాల వారోచ్చవాలతో పాటు అన్న ప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ రమేష్ పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమని, తల్లిపాలలో శిశువుకు జ్ఞాపకశక్తి ఎక్కువ పెరుగుతుందని అప్పుడే పుట్టిన శిశువుకు తల్లి ముర్రుపాలు తప్పనిసరిగా అందించాలన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడంతో తల్లిరొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా ఉంటుందన్నారు. తల్లిపాలతో బిడ్డ ఎప్పుడు శ్రేష్టంగా ఉంటుందని ఆరోగ్యంగా, రోగాల బారిన పడకుండా ఉంటుందని. తల్లిపాల ద్వారా శిశువులో రోగ నిరోధక శక్తి ఎక్కువగా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోతు రవి, అంగన్వాడీ టీచర్లు అరుణకుమారి, మేరీ రాజ్యం, కవిత,సుగుణ, సుజాత, కవిత, ఆయమ్మలు శాంతమ్మ, అస్లి, ఆశా కార్యకర్తలు రజిత, అనిత, గర్భిణులు, బాలింతలు పిల్లలు, తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ ధనుంజయ మృతి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 5.** జనగామ కొమ్మల్లా మధ్య ఉన్న టోల్ గెట్ సమీపంలో బైక్ పై వస్తున్న కానిస్టేబుల్ ధనుంజయ ఎదురుగా వస్తున్న కారును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు.కొద్దిరోజుల క్రితం పాలకుర్తి కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన ధనుంజయ ఏరియా హాస్పిటల్ కు తరలింపు...

## తెలంగాణలో డయల్ 112 సేవల ప్రారంభం.

కమాండ్ కంట్రోల్ సెంటర్లో డయల్ 112 సేవలను ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 5.** డీజీలు, సీపీలు, సీఐడీ చీఫ్ చారుసిన్హా, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికా గోయల్ హాజరు.డయల్ 112 ద్వారా 18 అత్యవసర సేవలు అందుబాటులోకి రానున్నాయి.పోలీసు, అగ్నిమాపక, వైద్య సేవలు ఒకే నంబర్‌తో అందుబాటులోకి. రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 5. జనగామ కొమ్మల్లా మధ్య ఉన్న టోల్ గెట్ సమీపంలో బైక్ పై వస్తున్న కానిస్టేబుల్ ధనుంజయ ఎదురుగా వస్తున్న కారును ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు.కొద్దిరోజుల క్రితం పాలకుర్తి కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన ధనుంజయ ఏరియా హాస్పిటల్ కు తరలింపు...

## విద్యార్థులలో ఉండే భయాన్ని తొలగించడానికి 'స్ఫూర్తి' కార్యక్రమం.

తహసిల్దార్ దిలావర్ మొహమ్మద్ ఆబిద్ అలీ.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 5.** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు భరోసా నింపడం కోసం జిల్లా కలెక్టర్ 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగానే నేడు అమీనాబాద్ మోడల్ స్కూల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట తహసిల్దార్ దిలావర్ మొహమ్మద్ ఆబిద్ అలీ పాల్గొని, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి నెల ప్రభుత్వ పాఠశాలల్లో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.దీని ద్వారా విద్యార్థులలో భరోసా నింపడమే కాకుండా, జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలో మరియు వాటి నుండి ఎలా స్ఫూర్తి పొందాలో విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకోడూర్ దమ్మున్న లీడర్ కనుకనే వ్యక్తిగత విమర్శలు

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినాటి నుండి నేటి వరకు హరీష్ రావు ఎత్తి చూపిన టువంటి ప్రజా సమస్యలను పరిష్కరించలేక, సమాధానం చెప్పలేక కాంగ్రెస్ నాయకులు ఆయనపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు.



**చిన్నకోడూర్ ఆగస్టు 05 (రన్ న్యూస్)** చిన్నకోడూర్ లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాముని శ్రీనివాస్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ లతో కలసి మాట్లాడుతూ. కాలేశ్వరం జలాల పైన గాని, రైతు రుణమాఫీ పైన, హైడ్రాపైన, మైనింగ్ కుంభకోణాల పైన, భూ కుంభకోణాల పైన, ఆరు గ్యారెంటీలు అమలుపైన అటు అసెంబ్లీలో గాని ఇటు ప్రజాక్షేత్రంలో కానీ హరీష్ రావు లేవనెత్తిన ప్రజా సమస్యల పట్ల కనీస అవగాహన లేని మరియు పరిష్కరించలేని చేతకానితనాన్ని ప్రజల దృష్టి మరల్చడానికి ఆయనపై వ్యక్తిగతంగా దేవాలయాలకు వెళ్లి దర్శనాలు చేసుకుంటే దాన్ని కూడా రాజకీయం చేసి తాంత్రిక పూజలు చేస్తున్నాడని కాంగ్రెస్ నాయకులు ఏమాత్రం సిగ్గు లేకుండా విమర్శిస్తున్నారు. దేవతలను అవమానించే వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయనీయం అని ఆగ్రహం వ్యక్తం చేసిన బి ఆర్ ఎస్ నేతలు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు హిందూ సమాజం మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే విధంగా ఉన్నాయని పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, ఆ విమర్శల కోసం దేవతలను ప్రస్తావిస్తూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. ప్రజా నాయకుడు హరీష్ రావును విమర్శించాలనే ఉద్దేశంతో దేవతలను అవహేళన చేసే విధంగా మాట్లాడడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పు పొందేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాజకీయ విలువలకు విరుద్ధమని విమర్శించారు. సభ్యసమాజం తలదించుకునేలా మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేవతలపై ఎవరు అనుచిత వ్యాఖ్యలు చేసినా ప్రజలు సహించంని హెచ్చరించారు.

## కల్లూరి పవన్ గంగపుత్రను అభినందించిన తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర



**హనుమకొండ ఆగస్టు 05 (రన్ న్యూస్)** హనుమకొండకు చెందిన కల్లూరి పవన్ గంగపుత్ర బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటురి రాజేష్ ఖన్నా గంగపుత్ర పవన్ గంగపుత్రకు అభినందనలు తెలిపారు అనంతరము తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటురి రాజేష్ ఖన్నా గంగపుత్ర మాట్లాడుచు బిసి యువజనుల సాధికారతకు కృషి చేయాలంటూ రాష్ట ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గంగపుత్రులకు అందే విధముగా తన వంతు కృషి చేస్తూ నిరుపేద గంగపుత్రుల అభ్యున్నతికి కృషి చేయాలన్నారు

## అపహరణకు గురైన బోరు స్థానంలో నూతన బోరు ఏర్పాటు నూతన బోరును నిర్మించిన గ్రామపంచాయతీ సర్పంచ్ నాగరాజు.



**బూర్గంపాడు ఆగస్టు 5 రన్ న్యూస్ ప్రతినిధి. బూర్గంపాడు** మండల కేంద్రమైన బూర్గంపాడు లోని మూడవ వార్డు పరిధిలో గల మంచినీటి బోరు గత కొన్ని రోజుల క్రితం అపహరణకు గురైంది. ఈ మేరకు అదే స్థానంలో నూతన బోరు ఏర్పా టు చేసేందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు నేతృత్వంలో బుధవారం నూతన బోరును ఏర్పాటు చేశారు. 2022 గోదావరి వరదల సమయంలో గోదావరి ముంపు వాసులకు ఎంతగానో ఉపయోగక రంగా మారిన ఈబోరును స్థానికులు అపహ రించారు. ఈ మేరకు బూర్గంపాడు గ్రామ సర్పంచ్ మంద నాగరాజు లిఖిత పూర్వకంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.మూడో వార్డు ప్రజల అభ్యర్థన మేరకు అపహరణకు గురైన బోరు స్థానంలోనే నూతన బోరును ఏర్పాటు చేసి ప్రజల సమస్యకు సర్పంచ్ నాగరాజు పరిష్కారం చూపారు.ఈ మేరకు సర్పంచ్,గ్రామపంచాయతీ తీసుకున్న నిర్ణయా నికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంద నాగరాజు, గ్రామ కార్యదర్శి సంపత్ శ్రీనివాస్, మూడో వార్డు మెంబర్ తోకల శ్రీనివాసరావు, స్థానికు లు పాల్గొన్నారు.

## తల్లిపాలే పిల్లలకు శ్రీరామరక్ష.

జల్లి సర్పంచ్ యాట సుధాకర్ .



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 5.** జల్లి గ్రామపంచాయతీ లో ఘనంగా తల్లిపాలా వారోస్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ యట సుధాకర్ తల్లి పాల గురించి వాటి వలన పిల్లలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అని,ఇంకా పిల్లలు వ్యాధుల బారిన పడకుండ ఉంటారని ప్రతి తల్లి తప్పనిసరిగా పిల్లలకు తల్లి పాలు పట్టాలని వివరించారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మేరుగు బాబు, కట్టయ్య ,పర్వీన్, అస్మా అంగన్వాడీ టీచర్లు కృష్ణవేణి, రజిత, రమాదేవి,లలిత ఆశలు ఆయలు తల్లులు పాల్గొన్నారు.

# స్టేటస్‌లు పెరుగుతున్నాయి... కానీ సంబంధాలు ఎందుకు తగ్గిపోతున్నాయి? ఒక ప్రశ్న...

**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 4.** మీ ఫోన్‌లో వెయ్యి కాంటాక్ట్స్ ఉండొచ్చు... వందల మంది ఫ్రెండ్స్ ఉండొచ్చు... వేల మంది ఫాలోవర్స్ ఉండొచ్చు... కానీ... అర్ధరాత్రి ఆపద వస్తే" నేనున్నాను అనే భరోసా ఇచ్చి చెప్పగలిగే మనిషి ఎంతమంది ఉన్నారు? అదే జీవితానికి అసలు సమాధానం. ఈరోజు మనం చాలా సంపాదిస్తున్నాం. మంచి ఉద్యోగాలు... మంచి జీతాలు... మంచి ఇళ్లు... మంచి కార్లు... కానీ... మనల్ని నిజంగా ప్రేమించే మనుషులను మాత్రం కోల్పోతున్నాం. ఇప్పుడు ప్రతి ఇంట్లో ఒక విచిత్రమైన నిశ్శబ్దం కనిపిస్తోంది. అందరి చేతిలో ఫోన్ ఉంది... కానీ ఒకరితో ఒకరు మాట్లాడే సమయం లేదు. అందరూ ఆన్లైన్‌లో ఉన్నారు... కానీ మనసులు మాత్రం ఆఫ్‌లైన్‌లో ఉన్నాయి. ప్రతి రోజు "గుడ్ మార్నింగ్" మెసేజ్‌లు వంద వస్తాయి... కానీ "ఎలా ఉన్నావు?" అని నిజంగా అడిగే మనిషి చాలా అరుదు. ఇప్పుడు మనం బంధాలను కూడా లాభనష్టాల కోణంలో చూస్తున్నాం. "వాళ్లు మన ఇంటికి రాలేదు... మనం ఎందుకు వెళ్లాలి?" "వాళ్లు ఫోన్ చేయలేదు... మనం ఎందుకు చేయాలి?" ఇలా లెక్కలు వేసుకుంటూ... మనుషులను ఒక్కొక్కరిని జీవితంలో నుంచి తీసేస్తున్నాం. ఒక్కసారి ఆలోచించండి... మన తాతలు, అమ్మమ్మలు వదిలింది కోట్ల ఆస్తులు కాదు... కలిసిమెలిసి ఉండే సంస్కృతి. మన తల్లిదండ్రులు నేర్పింది పెద్ద ఇళ్లు కట్టుకోవడం కాదు... మనుషులను కలుపుకొని వెళ్లడం. మరి మనం మన పిల్లలకు ఏమి నేర్పిస్తున్నాం? "ఫస్ట్ రావాలి..." "ఎక్కువ సంపాదించాలి..." "అందరికంటే పైకి వెళ్లాలి..." అని చెబుతున్నాం. కానీ... "ఎవరినీ చిన్నచూపు చూడొద్దు..." "బంధాలను వదులుకోవద్దు..." "కష్టంలో ఉన్నవారికి తోడుగా నిలబడు..." అని ఎంతమంది చెబుతున్నాం? జీవితంలో ఒక నిజం ఉంది. మీ బ్యాంక్ బ్యాలెన్స్ మీ అంత్యక్రియలకు రాదు. మీ హోదా మీకు కన్నీరు పెట్టదు. మీ కారు మీకు ఓదార్పు చెప్పదు. మనుషులే వస్తారు. బంధాలే నిలుస్తాయి. ప్రేమే గుర్తుండిపోతుంది. ఈరోజు మనం అహం కోసం మాట్లాడకపోతే... రేపు మాట్లాడాలనుకున్నా వినే మనిషే ఉండకపోవచ్చు. ఈరోజు మనం బిజీ అని దూరం పెడితే... రేపు మన ఒంటరితనాన్ని పంచుకునే భుజం దొరకకపోవచ్చు. ఒక్కసారి మీ ఫోన్ తీసుకోండి. నెలలుగా మాట్లాడని ఒక బంధువుకు కాల్ చేయండి. "ఎలా ఉన్నావు?" అని మాత్రమే అడగండి. మీరు మొదలుపెట్టిన ఆ ఒక్క మాట... ఒక విరిగిన బంధాన్ని మళ్లీ కలపవచ్చు. మనం సోషల్ మీడియాలో వేల పోస్టులు పెడతాం. ఒక్కసారి... మన అమ్మానాన్నలతో గంటసేపు మాట్లాడామా? మన అన్నాచెల్లెళ్లతో మనస్ఫూర్తిగా నవ్వుకున్నామా? మన బంధువుల ఇంటికి పనిలేకుండా వెళ్లామా? జీవితం చాలా చిన్నది. అహం పెట్టుకోవడానికి కాదు... మనుషులను హత్తుకోవడానికి. డబ్బు సంపాదించండి... కానీ మనుషులను త్యాగం చేసి కాదు. పిల్లలకు ఆస్తులు ఇవ్వండి... కానీ వాటికంటే విలువైన సంబంధాలను కూడా వారసత్వంగా ఇవ్వండి. గుర్తుంచుకోండి... మీ పిల్లలు మీరు సంపాదించిన డబ్బును కొంతకాలం మాత్రమే గుర్తుంచుకుంటారు. కానీ మీరు ఎలా మనుషులను ప్రేమించారో... ఎలా బంధాలను



కాపాడారో... అదే తరతరాలకు గుర్తుండిపోతుంది. ఈరోజు నుంచే ఒక నిర్ణయం తీసుకుందాం. అహం తగ్గిద్దాం. క్షమించడం నేర్చుకుందాం. ముందుగా మనమే పలకరిద్దాం. కుటుంబాన్ని మళ్లీ కుటుంబంగా మార్చుకుందాం. ఎందుకంటే... మనిషి చనిపోయిన తర్వాత అతని బ్యాంక్ బ్యాలెన్స్ గురించి ఎవరూ మాట్లాడరు... అతను ఎంత మంచి మనిషో... ఎంతమందిని కలుపుకొని జీవించాడో... అదే మాట్లాడుకుంటారు. మనం వదిలి వెళ్లాల్సింది ఆస్తులు మాత్రమే కాదు... మన పిల్లలు గర్వంగా చెప్పుకునే బంధాల ప్రపంచం కూడా. మార్పు ప్రపంచంలో రావాలని ఎదురుచూడకండి... మీ ఇంటి నుంచే... మీ పలకరింపుతోనే ప్రారంభించండి. మీ మన్యం వీరేందర్ రెడ్డి.

## పెద్ది సంస్కరణ సభ ఏర్పార్టను పరిశీలించిన ఎమ్మెల్సీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 5.** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దశదిన కర్మ సందర్భంగా నిర్వహించనున్న సంస్మరణ సభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ నెల 9, 10 తేదీల్లో పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభను నిర్వహించాలని బీఆర్ఎస్ నాయకత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఈ నెల 9వ తేదీన కేసీఆర్ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం సంస్మరణ సభలో పాల్గొననున్న నేపథ్యంలో, నేడు నల్లబెల్లి మండలంలోని పెద్ది సుదర్శన్ రెడ్డి నివాసం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను బీఆర్ఎస్ నాయకులతో కలిసి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9వ తేదీన వరంగల్ జిల్లా నల్లబెల్లికి రానున్న కేసీఆర్.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 5.** దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించనున్న కేసీఆర్ ఈ నెల 9, 10 తేదీల్లో పెద్ది సుదర్శన్ రెడ్డి సంస్మరణ సభలు నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ 9వ తేదీన సంస్మరణ సభకు హాజరు కానున్న కేటీఆర్, 10వ తేదీన హాజరు కానున్న హరీష్ రావు.

## బానోతు దేవ్ సింగ్ పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జాటోత్ యాకుబ్ నాయక్.
ఎబివిపి మండల కన్వీనర్ జాటోత్ తన్వేష్ నాయక్.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 5.** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భానోత్ దేవ్ సింగ్ నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ గత వారం రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. దేవుసింగ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన, జాటోతు యాకుబ్ నాయక్, మరియు తన్వేష్ నాయక్ అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. భగవంతుడు మీ పవిత్ర ఆత్మకు శాంతి ప్రసాదించి, మనం కోల్పోయిన ప్రియమైన వారు ఎప్పటికీ మన హృదయాల్లోనే జీవించి మన జీవితం తాత్కాలికం కానీ మీతో ఉన్న జ్ఞాపకాలు శాశ్వతం కంటికి దూరమైన మన మనసులో ఎప్పటికీ చిరస్మనీయమని పుష్పాంజలి ఘటిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి యాది సభ ఆహ్వానం.




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 5.** నర్సంపేట పరిసర తెలంగాణ ఉద్యమ కారులకు, ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రులకు, బహుజన సంఘాల నాయకులకు సోషల్ థింకర్స్ ఫోరం బాధ్యులకు , పాత్రికేయ మిత్రులకు , వారి స్నేహితులకు బంధుమిత్రులకు వారి సహచర ఉద్యమకారులకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందిన విషయం మనందరికీ విధితమే. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఈరోజు బుధవారం వారి స్వగ్రామం నల్లబెల్లి మండల కేంద్రము లో ప్రాచీన బౌద్ధ సంస్కృతి లో భాగంగా కడుపు చల్ల కార్యక్రమం మరియు పెద్ది సుదర్శన్ రెడ్డి యాదిసభ కలదు. సమయము: 05/08/2026 సాయంత్రం 5 గం. నుండి 8:00 వరకు స్థలము: వారి స్వగృహము నల్లబెల్లి మండల కేంద్రము మిత్రులందరూ దీనిని వ్యక్తిగత ఫోన్ గా భావించి సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మిమ్మల్ని అందరినీ పేరుపేరునా హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం. నోట్ ఈ కార్యక్రమం రాజకీయాలకు అతీతంగా నిర్వహించబడుతుంది కావున మిత్రులందరూ గమనించగలరు.

## కోట గండి మైసమ్మ కు ఘనంగా పూజలు చేసిన వరంగల్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు కర్కర్ల శ్రీనివాస్ గౌడ్..



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 5.**ఐవరంగల్ జిల్లా గీసుకొండ మండల పరిధిలోని కోట గండి మైసమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా బుధవారం నాడు వరంగల్ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కక్కర్ల శ్రీనివాస్ గౌడ్ హాజరై ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా శక్తి మై వైస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్ హైమారెడ్డి.



**రన్ న్యూస్ ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 5.** గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ని తమ కార్యాలయంలో బుధవారం నాడు మహిళా శక్తి మై వైస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్ హైమారెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గంలో చేసిన చేయబోయే వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో 60 లక్షల ఓట్లు కట్?..




**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఆగస్టు 5.** సర్ ప్రక్రియ పూర్తయ్యే అనంతరం 60 లక్షల ఓటర్ల సంఖ్య తగ్గవచ్చని అధికారుల అంచనా! దాదాపు 40 లక్షల మంది ఓటర్లు జాబితాలోని అడ్రస్‌లో అందుబాటులో లేరని గుర్తించిన అధికారులు. చనిపోయిన వారు, తెలంగాణలో ఓటున్న పక్క రాష్ట్రాల వారు, రెండు, మూడు ఓట్లున్న వారు మరో 20 లక్షల మంది ఉంటారని అంచనా!..దీంతో మొత్తం 60 లక్షల ఓట్లు తొలగించే ఛాన్స్.

## గోదావరి 2వ వంతెనపై రాకపోకలు పునరుద్ధరిస్తాం

: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**భద్రాచలం, ఆగస్టు 5(రన్ న్యూస్):** భద్రాచలంలోని గోదావరి నదిపై నిర్మించిన రెండో వంతెనకు వరదల కారణంగా దెబ్బతిన్న అప్రోచ్ రోడ్డును ఈ నెలాఖరులోగా పూర్తిగా పునరుద్ధరించి, వంతెనపై రాకపోకలను ప్రారంభిస్తామని రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్, చేనేత ఔ జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం గోదావరి వరదల వల్ల కోతకు గురైన రెండో వంతెన అప్రోచ్ ప్రాంతంలో జరుగుతున్న మరమ్మతు పనులను మంత్రి పరిశీలించారు. అనంతరం అధికారులతో పనుల పురోగతిని సమీక్షించి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దర్శనానికి దేశ, విదేశాల నుంచి ఏటా లక్షలాది మంది భక్తులు వస్తుంటారని, వారి సౌకర్యార్థమే రెండో వంతెన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా గోదావరి పుష్కరాలు, శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవాల వంటి సందర్భాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఈ వంతెనను నిర్మించామని చెప్పారు. 2015 గోదావరి పుష్కరాల సమయంలో ఒకే వంతెన ఉండటంతో తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యాయని, అనంతరం అమరావతి–జగదల్పూర్ జాతీయ రహదారి ప్రణాళికలో భాగంగా భద్రాచలం మీదుగా రెండో వంతెన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో వంతెన నిర్మాణ పనులు నత్తనడకన సాగాయని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. వచ్చే ఏడాది జరిగే గోదావరి పుష్కరాల నాటికి భక్తులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రెండో వంతెన పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వరదలు వచ్చినా అప్రోచ్ రోడ్డుకు కోత ఏర్పడకుండా పటిష్టమైన రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నామని, ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేసి వంతెనపై రాకపోకలు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2వ వంతెన అందుబాటులోకి రావడంతో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు భద్రాచలం మీదుగా ప్రయాణించే వాహనదారులు, భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో తక్కువ ధరకే సన్న బియ్యం విక్రయాలు ప్రారంభం




**ఆగస్టు 5 (రన్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తక్కువ ధరకే సన్న బియ్యం విక్రయాల (రైస్ మార్ట్) కార్యక్రమాన్ని బుధవారం మార్కాపురంలోని ఎస్టేట్‌లో ఉన్న మదర్ ఇండియా మోడరన్ రైస్ మిల్‌లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీత, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులుతో కలిసి ప్రజలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందుబాటు ధరల్లో అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రైస్ మార్ట్‌లను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, మిల్లు యాజమాన్యం, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వ్యవసాయ ఔ ఉద్యానవన అభివృద్ధి ప్రణాళిక



**రన్ న్యూస్:వికారాబాద్:దౌల్తాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రముఖ పరిశోధనా సంస్థలు, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన శాస్త్రవేత్తలు, నిపుణులతో కూడిన బహుళ–శాఖల బృందం 2026 ఆగస్టు 5 తేదీ కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించనుంది. తదనంతరం దౌల్తాబాద్ మండలం చల్లాపూర్ రైతు వేదికలో (అరక ) యొక్క సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు యొక్క అవసరాలు కూడా నిపుణుల బృందం దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో నిపుణుల బృందంతో పాటు కాడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి డీఏఓ, కవిత, డీఎస్హెచ్ఓ సత్తార్, ఏడీఏ, వెంకటేశం, ఎంఏఓ, తులసి, హెచ్ఓ, సురేంద్రనాథ్, ఏఈఓలు వినోద్, నిఖిల్, సంతోష్, శ్రీదేవి, వివిధ గ్రామాల సర్పంచులు, మరియు నాయకులు వెంకట్రావు, బోడి వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, అరక బృందం మరియు రైతులు పాల్గొన్నారు. దీని తర్వాత ఈర్లపల్లి గ్రామం నందు యూనిట్లో తయారుచేస్తున్న రకరకాల కషాయాలు అన్ని కూడా పరిశీలించారు. ఇలాంటి మరికొన్ని యూనిట్స్ కూడా పెట్టుకునేందుకు ఏర్పాటుకు సహకరించాలని నిపుణుల బృందానికి రైతులు కోరడం జరిగిందన్నారు.